నేడు బల్దియా గ్రీవెన్స్

వరంగల్, నవంబర్ 3 : గ్రేటర్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ సెల్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం వినతులు అందజేయాలని సూచించారు. అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు.

'దళితులు ఐక్యతను చాటాలి'

చెన్నారావుపేట, నవంబర్ 3: దళితులు ఐక్యంగా రాజ్యాధికారం కోసం పోరాడాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ కడారి కుమార్ పిలుపునిచ్చారు. చెన్నారావుపేటలో ఆదివారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా కడగండ్ల యాకయ్య, కోకన్వీనర్‌గా మల్లస్వామి, నర్సయ్య, శంకర్, రాజు ఎన్నికయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను విడదీయడానికి కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. సాదు నర్సింగరావు, దయాకర్, అశోక్‌రావు, పత్రి అశోక్, కనుకుల శ్రీను సాలయ్య, బాబు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌ను కానిస్టేబుల్‌కు అప్పగిస్తున్న వెంకటనారాయణ

పోలీసులకు సెల్‌ఫోన్ అప్పగింత

ఖానాపురం, నవంబర్ 3: తనకు దొరికిన సెల్‌ఫోన్‌ను పోలీసులకు అప్పగించి ఓ వ్యక్తి నిజాయితీ చాటుకున్నాడు. అశోక్‌నగర్‌కు చెందిన కల్లెపు వెంకటనారాయణ ఆదివారం వ్యక్తిగత పనులపై మహబూబాబాద్ వెళ్లి బైక్‌పై వస్తున్నాడు. ఐనపల్లి సమీపంలో రోడ్డుపక్కన సెల్‌ఫోన్ కనిపించింది. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు. దాన్ని కానిస్టేబుల్ సీతారామరాజుకు అప్పగించాడు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఖిలావరంగల్, నవంబర్ 3: రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మిల్స్‌కాలనీ సీఐ కథనం ప్రకారం.. హసన్‌పర్తికి చెందిన ప్రైవేటు ఉద్యోగి నారగాని దీపక్(22) గత నెల 16న సాయంత్రం 6.30 గంటలకు కోటలోని తమ బంధువు సంవత్సరికానికి స్కూటీపై వెళ్తున్నాడు. కీర్తి తోరణాల మలుపు వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కనేఉన్న చెట్టుకు ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు ఆటోలో ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి సోదరుడు శశికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

మద్దతు ధరతోపాటే బోనస్ చెల్లించాలి

- అధిక వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న పత్తి పంట
- రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి
- బీఆర్ఎస్ నాయకులు ప్రకాశ్‌రావు, వెంకటనర్సయ్య



ఖానాపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ ప్రకాశ్‌రావు

ఖానాపురం, నవంబర్ 3: రైతులు పండించిన దొడ్డు, సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటే బోనస్ సైతం చెల్లించాలని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ధాన్యానికి బోనస్ చెల్లింపులో ప్రభుత్వం కొర్రీలు పెడుతున్నదని విమర్శించారు. 33 రకాల సన్న ధాన్యానికే బోనస్ చెల్లిస్తామని రైతులను అయోమయానికి గురి చేస్తున్నదని ధ్వజమెత్తారు. వానకాలం రైతు భరోసా నిధులు ఇప్పటివరకు చెల్లించలేదని, వాటిని యాసంగి రైతు భరోసా నిధులతో పాటే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేయాలన్నారు. ఈ సంవత్సరం కురిసిన అధిక వర్షాల కారణంగా పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ఇటీవల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పత్తి పంటను పరిశీలించామన్నారు. సగటున ఎకరానికి పది క్వింటాళ్ల పత్తికి 2 నుంచి 3 క్వింటాళ్లే వచ్చిందన్నారు. మండలవ్యాప్తంగా 80 శాతం మేర పత్తి పంట దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పత్తికి రూ. 425 బోనస్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ బాలునాయక్, మాజీ సర్పంచ్ సుమన్, భూక్యా వెంకన్న, నాగేశ్వర్‌రావు, మస్తాన్, అజహర్, ఉపేందర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, బాలు, మచ్చిక అశోక్, ముద్దంగుల సంపత్, సొసైటీ డైరెక్టర్ ఆబోత్ అశోక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

రోడ్డును కమ్మేసిన పిచ్చిమొక్కలు

ఖానాపురం: ఎస్సీ కాలనీలో ఏపుగా ఉన్న పిచ్చిమొక్కలు

ముళ్లపొదలతో గీసుగొండ-మచ్చాపురం రోడ్డు

ఖానాపురం/గీసుగొండ, నవంబర్ 3: మండలకేంద్రంలోని ఎస్సీకాలనీలో పిచ్చిమొక్కలు రోడ్లను కమ్మేశాయి. ఇరువైపులా పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో కాలనీలో విషపురుగులు సంచరిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే, రాత్రివేళల్లో కాలనీలో వీధిలైట్లు వెలగడం లేదని వాపోతున్నారు. జీపీ అధికారులు స్పందించి పిచ్చిమొక్కలను తొలగించాలని కోరుతున్నారు. అలాగే, గీసుగొండ నుంచి గంగదేవిపల్లి మీదుగా మచ్చాపురం, గంగదేవిపల్లి నుంచి మనుగొండ వరకు వెళ్లే రోడ్లకు ఇరువైపులా పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. దీంతో రోడ్లు ముసుకుపోవడంతో ఎదరుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలు, పిచ్చిమొక్కలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మరుపల్ల రవి

సంస్కృతీ సంప్రదాయాలను తెలియజేయాలి

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 3: నేటి తరానికి మన సంస్కృతీ సంప్రదాయాలను గుర్తు చేసేందుకే ఏటా నరకాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి అన్నారు. ఆదివారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పండుగల విశిష్టతలను తెలియజేసేందుకు ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉత్సవ ఆదాయ, వ్యయాల నివేదికను అందజేశారు. సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామలరావు, కోశాధికారి కనుకుంట్ల రవి, సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, కార్యనిర్వాహణ కార్యదర్శి వనం కుమార్, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్లు రాము, రాజు, సభ్యులు కుమారస్వామి, శివ, రాజు, పవన్, దాసరి రాజు పాల్గొన్నారు.

పథకాలను ఎత్తివేయాలని చూస్తున్న కాంగ్రెస్

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నామాల సత్యనారాయణ

నర్సంపేటరూరల్, నవంబర్ 3: ప్రభుత్వ పథకాల ఎగవేత కోసం కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ విమర్శించారు. రాజపల్లిలో ఆదివారం నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కుల గణనలో ఆస్తుల వివరాలు సేకరించడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. రేషన్‌కార్డులను తొలగించే ఉద్దేశంతోనే ఈ సర్వే చేపట్టిందని విమర్శించారు. సర్వే ద్వారా ప్రజల ఆర్థిక లావాదేవీలు తెలుసుకుని ఆరు గ్యారెంటీల పథకాల అమలుకు మంగళం పాడాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందన్నారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మచ్చిక నర్సయ్యగౌడ్, మోటూరి రవి, కొడారి రవన్న, కట్ల సుదర్శన్‌రెడ్డి, కడారి కుమారస్వామి, తాళ్లపల్లి రాంప్రసాద్, భూక్యా వీరన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నామాల సత్యనారాయణ

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ఖానాపురం/రాయపర్తి/చెన్నారావుపేట, నవంబర్ 3: ఖానాపురం మండలం మంగళ వారిపేట గ్రామానికి చెందిన వెంకటనర్సు(42) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. కొత్తూరు యాదవ సంఘం బాధ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బూస కుమారస్వామి, బాష బోయిన చంద్రయ్య, రాజు, ఐలయ్య, వీరస్వామి, రవి, మొగిలి, యాకయ్య, కొమురయ్య పాల్గొన్నారు. రాయపర్తి మండలం తిర్మలాయపల్లికి చెందిన వల్లెపు వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మృతురాలి కుటుంబ సభ్యులైన వల్లెపు యాకయ్య, సాంబరాజును పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మదిపెద్ది నాగార్జున్, బండి రాజు, మడిపెద్ది నరేశ్, మేరుగు గణేశ్, ప్రశాంత్, గజవెల్లి నాగరాజు, బక్క ఆనంద్ పాల్గొన్నారు. అంతేకాకుండా చెన్నారావుపేట మండలంలోని ఎల్లాయగూడెం గ్రామానికి చెందిన పానుగంటి సారయ్య ఇటీవల మృతి చెందగా, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు క్వింటాల్ బియ్యం అందజేశారు. కార్యక్రమంలో కనకమల్లు, వెంకటేశ్వర్లు, చిప్ప ఈశ్వర్, లక్ష్మణ్, మంచోజు వెంకటేశ్వర్లు, గ్రామ కమిటీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.



చెన్నారావుపేట: సారయ్య కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేస్తున్న నాయకులు

రాయపర్తి: వెంకటమ్మ కుటుంబ సభ్యులకు బియ్యం అందజేస్తున్న యువజన సంఘం సభ్యులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఖానాపురం/గీసుగొండ/దుగ్గొండి, నవంబర్ 3: మండలకేంద్రంలోని నేతాజీ ఎయిడెడ్ పాఠశాలలో 2002-03 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా 21 ఏళ్ల తర్వాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకొని చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా నాడు గురువులైన నాయుడు, రామ్మోన్‌రావు, లక్ష్మణ్‌రావు, మోశయ్య, వెంకటాచారి, విజయలక్ష్మిని సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పరిపూర్ణ, శ్రీనివాస్, సుధీర్, వెంకన్న, సురేశ్, వెంకటరమణ, నరేశ్, వీరన్న, రాము, మాధవి, గోపిక, శోభ, శ్యామల, అన్నపూర్ణ, స్రవంతి పాల్గొన్నారు. గీసుగొండ మండలం కొమ్మాల జడ్పీహెచ్ఎస్ 2011-12 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు సాంబయ్య, అంకేశ్వరపు కుమారస్వామి, రామ్‌మనోహర్, సుధాకర్, సతీశ్, కోమల, స్వప్న, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే, దుగ్గొండి మండలం నాచినపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 1993-94 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాసిడి రాజిరెడ్డి, మండ ప్రభాకర్, మహేందర్, ప్రజాత, బాలూనాయక్, నెల్లుట్ల భాస్కర్, గొట్టిముక్కల భాస్కర్, సునీత, రవి, అమ్మ రవి, పీరాల రవి, గణేశ్, ఐలయ్య పాల్గొన్నారు.

ఖానాపురం: గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

గీసుగొండ: కొమ్మాల జడ్పీహెచ్ఎస్‌లో సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు



దుగ్గొండి: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఎర్రబెల్లికి చినజీయర్‌స్వామి ఆశీస్సులు

తీర్థం తీసుకుంటున్న ఎర్రబెల్లి

రాయపర్తి, నవంబర్ 3: హైదరాబాద్ పరిధి ముచ్చింతల్‌లోని ఆశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న త్రిదండి చినజీయర్ స్వామిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామివారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన ఆశీస్సులు అందుకున్నారు. ఎర్రబెల్లి వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు.

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

ఖిలావరంగల్, నవంబర్ 3: హైదరాబాద్‌లో ఈ నెల 5న ఆటో కార్మికులు చేపట్టనున్న మహాధర్నా వాల్ పోస్టర్‌ను శివనగర్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకూ విడతల వారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, రవీందర్, వెంకటాద్రి పాల్గొన్నారు.

గురుదక్షిణ ఇచ్చుకున్న దీప్తి

కోచ్ భార్యకు చెక్కు అందజేస్తున్న దీప్తి

పర్వతగిరి, నవంబర్ 3: పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన జీవంజి దీప్తి తన పాఠశాలలో కోచ్‌గా వ్యవహరించిన గురువు కుటుంబానికి దక్షిణ ఇచ్చుకుంది. కల్లెడ గ్రామానికి చెందిన జీవంజి దీప్తి పాఠశాలలో చదువుకున్న సమయంలో వెంకటేశ్వర్లు కోచ్‌గా వ్యవహరించారు. ఆయన ఇటీవల మరణించడంతో సతీమణి రమకు ప్రస్తుత కోచ్ నాగపురి రమేశ్‌తో కలిసి ఆదివారం రూ.2లక్షల చెక్కును అందజేసి ఆదర్శంగా నిలిచింది.

కాంగ్రెస్ నేతల కనుసన్నల్లో 'ఇందిరమ్మ కమిటీలు'

- అధికార పార్టీ నేతలతోనే ఏర్పాటు
- ఏకపక్షంగా అధికారుల నిర్ణయం

దుగ్గొండి, నవంబర్ 3: మండలంలో ఇందిరమ్మ కమిటీలను కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లోనే ఏర్పాటు చేస్తున్నట్లు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గ్రామాల్లో ఐదుగురు సభ్యులతో కూడిన ఈ కమిటీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ తదితర పలు సామాజిక వర్గాల నుంచి పారదర్శకంగా సభ్యులను నియమించాల్సి ఉంది. కానీ, గ్రామంలో ఉండే అధికార పార్టీ కార్యకర్తలను మాత్రమే సభ్యులుగా నియమించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. గ్రామసభలు నిర్వహించి, రాజకీయాలకతీతంగా నియామించాలని ప్రభుత్వం చెబుతున్నా.. ఇవేమీ పట్టని అధికారులు ఏకపక్షంగా ఈ కమిటీలను వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులకు అందించేలా ఈ కమిటీలు పని చేయాల్సి ఉంటుంది. కానీ, అధికార పార్టీ నాయకులు చెప్పిన సభ్యులనే ఈ కమిటీల్లో సభ్యులుగా చేర్చాలని అధికారులపై కాంగ్రెస్ నేతలు ఒత్తిడి తెస్తున్నట్లు మండలవ్యాప్తంగా జోరుగా చర్చ జరుగుతోంది.

గ్యార్మీ వేడుకల్లో పాల్గొన్న నన్నపునేని

ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 3: మతసామరస్యానికి ప్రతీకగా వరంగల్ తూర్పు నియోజకవర్గం నిలుస్తున్నదని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ 32వ డివిజన్ మైనార్టీ నాయకుడు ఎండీ దస్తగిరి నివాసంలో ఆదివారం గ్యార్మీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నపునేని హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, మాజీ కుడా సలహాదారు మోడం ప్రవీణ్, దొణికెల ప్రవీణ్, రజాక్, శ్యామ్, చింతం వేణు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

ఖానాపురం, నవంబర్ 3: ఇటీవల డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికైన అశోక్‌నగర్‌కు చెందిన జగటి సంపత్, జాడి నరేశ్ (స్కూల్ అసిస్టెంట్లు), సింగరబోయిన శ్రుతి, జాడి రాధ, నీరటి కిరణ్, ఎల్లి విజయ్, రాపోలు మురళి రాఘవేంద్ర(ఎస్జీటీలు)ను ఆదివారం జీపీ కార్యాలయ ఆవరణలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ ఒకే ఊరు నుంచి ఆరుగురు ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం గర్వకారణమన్నారు. గ్రామంలోని యువత ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్లి శ్రీనివాస్, గట్టి సారంగపాణి, జాడి అచ్యుతం, యాకయ్య, ప్రవీణ్, బండి సంజీవ, రాజేందర్, నర్సయ్య, మురళి, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

'సదస్సును జయప్రదం చేయాలి'

పర్వతగిరి, నవంబర్ 3: హసన్‌పర్తిలోని కేఎల్ఎన్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించనున్న మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మీయ సదస్సుకు అధిక సంఖ్యలో మాదిగ జాతి బిడ్డలు, మేధావులు, కళాకారులు, కవులు, విద్యావంతులు, ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు, అనుబంధ సంఘాల నేతలు హాజరై విజయవంతం చేయాలని జేఏసీ మండల నాయకుడు చిన్నపాక శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆయన పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వల్లందాసు కుమార్, వెంకటేశ్వర్లు, రవీందర్, బొట్ల భాస్కర్, జంగిలి బాబు, వెంకన్న, రాపాక రాజశేఖర్, బొట్ల కిష్టయ్య, ధర్మయ్య, కనకరాజు, తాళ్ల రమేశ్, రాజు, జీడి ప్రసాద్, దర్గాస్వామి, దేవేందర్, బొట్ల వెంకన్న పాల్గొన్నారు.

జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయాలి

వరంగల్ చౌరస్తా/వర్ధన్నపేట, నవంబర్ 3: హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఈ నెల 7న నిర్వహించనున్న జాతీయ సెమినార్‌ను విజయవంతం చేయాలని ఎంసీపీఐ(యూ) నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా కార్యదర్శి నర్రా ప్రతాప్ పిలుపునిచ్చారు. వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోస్టర్లు ఆవిష్కరించారు. రాష్ట్రంలో దోపిడీ రాజకీయాలు చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు.. రైతు రాజ్యం కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులు, మేధావుల నోరు మూయించేందుకు అక్రమ అరెస్టులు చేసి జైలుకు పంపిస్తున్నాయని విమర్శించారు. ఐకమత్యం ద్వారా బలమైన పోరాటాలు సాధ్యమన్నారు. అయితు నగేశ్, రాయినేని ఐలయ్య, నలివెల రవి, శివ, దంతుల రాజేందర్ పాల్గొన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో ఎంసీపీఐ(యూ) వరంగల్ డివిజన్ కార్యదర్శి మంద రవి పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ గ్రామ కార్యదర్శి అమరావతి యాదగిరి, మంద రమేశ్, కత్తుల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు

కాల్వలో పడి వృద్ధురాలి మృతి

చంద్రమ్మ(ఫైల్)

సంగెం, నవంబర్ 3: మండలంలోని గుంటూరుపల్లికి చెందిన పాతూరి చంద్రమ్మ (95) ఎస్సారెస్పీ కాల్వలో పడి మృతి చెందింది. ఎస్సై నరేశ్‌కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పాతూ రి చంద్రమ్మ - పిచ్చయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. వరంగల్ శివనగర్‌లోని తన కుమార్తె వద్దకు వెళ్తానని చంద్రమ్మ పలుమార్లు కోరగా వద్దని కుమారులు వారిస్తున్నారు. ఆదివారం ఉదయం తన కుమారుడు రామారావు వద్ద రూ. 2 వేలు తీసుకుంది. అనంతరం తీగరాజుపల్లిలో ఎస్సారెస్పీ కాల్వలో పడి మృతిచెందింది. రామారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వైద్య విద్యార్థినికి సన్మానం

పర్వతగిరి, నవంబర్ 3: మండలకేంద్రానికి చెందిన మునిగె చేరాలు కూతురు మీనాక్షి ఎంబీబీఎస్‌లో సీటు సాధించగా, ఆదివారం గ్రామంలో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములుతోపాటు మాజీ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గోనె విజయలక్ష్మి, సంపత్, మాచినేని మాధవరావు, బొట్ల కిష్టయ్య, ఆదండ భిక్షపతి, కంటెం యాకాంతం, నాయకులు అక్కల రమేశ్, బరిగెల వెంకటేశ్వర్లు, చిన్నపెల్లి దేవేందర్, తిరుపతి, కుమారస్వామి పాల్గొనన్నారు. అలాగే, మీనాక్షిని జిల్లాకేంద్రంలో వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా అభినందించారు.

మీనాక్షిని సన్మానిస్తున్న నాయకులు

లారీ ఢీకొని విరిగిన కమాన్

మడికొండ, నవంబర్ 3 : మడికొండ చౌరస్తాలో మడికొండ మీదుగా ధర్మసాగర్, రింగ్ రోడ్డు వైపు తరచూ భారీ వాహనాలు వెళ్తుండడంతో నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన కమాన్‌ను ఆదివారం ఉదయం లారీ ఢీకొంది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. కాగా, శుక్రవారం పోలీసులు కమాన్‌ను ఏర్పాటు చేయగా రెండు రోజులకే లారీ ఢీకొట్టింది. కమాన్ ఏర్పాటు చేసిన పోలీసులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో ఈ ఘటన జరిగిందని పలువురు చెబుతున్నారు. కాగా, లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మడికొండ జంక్షన్‌లో రోడ్డుపై విరిగి పడిన కమాన్

కాజీపేటలో మృతదేహం గుర్తింపు

కాజీపేట, నవంబర్ 3 : కాజీపేట రైల్వేస్టేషన్ ప్రాంగణంలో మృతదేహాన్ని గుర్తించినట్లు ఆదివారం పోలీసులు తెలిపారు. సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వేస్టేషన్ సమీపంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి అనారోగ్యంతో చనిపోయాడు. వయసు 35ఏళ్లు ఉంటుందని, బ్లూ జీన్స్, ఆరెంజ్ టీషర్టు, బ్లూ జాకెట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్ర పరిచామని చెప్పారు. కాజీ